



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

మంగళవారం 23 డిసెంబర్ 2025


## బాధ్యతలు స్వీకరించిన

# నూతన సర్పంచులు

**కొండాపూర్ మేజర్ న్యూస్**

గ్రామపంచాయతీలకు ఇటీవల జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు సోమవారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కొనసాగిన ప్రత్యేక అధికారుల పాలనకు ముగింపు పలికుతూ ప్రజాప్రతినిధుల పాలనకు శ్రీకారం చుట్టారు.

ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేస్తాం

ప్రమాణ స్వీకార కార్యక్రమంలో నూతన సర్పంచులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తామని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి, ప్రజల సహకారంతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని



మిగతా 2 లో..

## జాతీయ రహదారి నిర్మాణ ....

# పనుల్లో జాప్యంవద్దు...

## ఎంపీ... ఎమ్మెల్యే అధికారుల పై అగ్రహం...

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు పట్టణం పరిధిలోని ఆర్ అండ్ గెస్ట్ హౌస్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు తో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ రహదారుల సంస్థ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... బిహెచ్ఎల్ నుండి రుద్రారం వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు నత్త నడకన సాగుతుండడం వల్ల నిత్యం రహదారిపై ప్రయాణించే లక్షలాదిమంది ప్రయాణికులు ట్రాఫిక్ ఇబ్బందులు .



మిగతా 2 లో..

## అక్రమ అక్రమణల నుంచి

# పార్కు స్థలం రక్షణ...

## ప్రజా పార్కు స్థలంపై హైడ్రా ఉక్కు పాదం...



**అమీన్ పూర్ మేజర్ న్యూస్**

అమీన్ పూర్ పట్టణ పరిధిలోని సర్వేనెంబర్ 1019, 1020, 2.27 ఎకరాల పరిధిలో లేఅవుట్ వేశారు. 2005 లో 24 ప్లాట్లతో అపెక్స్ ప్రాపర్టీస్ లేఔట్ వేశారు. ఇందులో సగం ల్యాండ్ ఓనర్ వి కాగ అపెక్స్ డెవలపర్సవి మిగతావి అనే మాదిరి వేసిన లే అవుట్లో 672 గజాల మేరకు పార్కు కేటాయించిన స్థలంపై కన్నేసిన లేఔట్ యజమాని, తన బంధువులకు గిఫ్ట్ డిడి చేయించి పార్కు స్థలంలో చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించి ఏర్పాటు చేసుకున్నారు. తప్పుడు పత్రాలు సృష్టించి బైనంబలు వేసి ఐదు కోట్ల విలువగల పార్కు స్థలాన్ని కొట్టేద్దామని చూశారు.తక్షణమే ఇండస్ వ్యాలీ ప్రతినిధులు పార్కు స్థలాన్ని మీరు ఎలా కబ్జా చేస్తారని, హైడ్రా కు ఫిర్యాదు చేశారు.సోమవారం హైడ్రా అధికారులు 672 గజాల పార్కు స్థలంలో నిర్మించిన ప్రహరీ గోడలను తొలగించారు. కాలనీ ప్రతినిధులు హైడ్రా అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.




## ఘనంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు.



8 లో..

## బాధ్యతలు స్వీకరించిన

# నూతన సర్పంచులు



(మొదటి పేజీ తరువాయి..)

పేర్కొన్నారు.మౌలిక వసతులపైనే ప్రధాన దృష్టి పారిశుధ్యం, డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్, అంతర్గత రహదారులు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని సర్పంచులు తెలిపారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులపై సమీక్ష చేసి వాటిని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రజలే మా బలం గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్న నూతన పాలకవర్గం, ప్రజలతో నేరుగా మమేకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించింది. గ్రామాల్లో శాంతి భద్రతలు, సామాజిక ఐక్యతకు పెద్దపీట వేస్తామని తెలిపారు.

ఐక్యతతో అభివృద్ధి బాట

పార్టీ భేదాలు పక్కనపెట్టి గ్రామ సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని సర్పంచులు స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా నిస్వార్థంగా సేవ చేస్తామని, గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## ఘనంగా గణిత శాస్త్ర దినోత్సవం

**రామాయంపేట మేజర్ న్యూస్**

ప్రముఖ భారతీయ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవాన్ని నిజాంపేట మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ వాస్తవ్యులు పాఠశాల విద్యార్థి గణిత ప్రొఫెసర్ సిబిఐటి ప్రొఫెసర్ డాక్టర్ జీటి. నర్సింలు,హాజరయ్యారు. విద్యార్థులు ప్రదర్శించిన గణిత నమూనాలను మరియు గత ప్రాజెక్ట్ ల ప్రదర్శన ను వారు తిలకించి విద్యార్థులను అభినందించారు. అనంతరం పాఠశాల తరఫున ఆయనను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ నర్సింలు మాట్లాడుతూ విద్యార్థులు గణిత అభ్యసనం పట్ల విజ్ఞాస కలిగి ఉండి నూతన అంచనాలతో సృజనాత్మకతలో నేర్చుకోవాలని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్, ఉపాధ్యాయులు రామ్మోహన్ శర్మ, రవీందర్ రెడ్డి, దేవయ్య, రజిత,శిరీష, మరియు కాంప్లెక్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణ ....

# పనుల్లో జాప్యంవద్దు...

(మొదటి పేజీ తరువాయి..)

ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇస్నాపూర్ లగ్దారం రుద్రారం తదితర గ్రామాల పరిధిలో మంచినీటి సరఫరా చేసే పైప్ లైన్లు ధ్వంసం కావడం మూలంగా కాలనీలకు మంచినీటి సరఫరా నిలిచి తాగునీటి కొరత ఏర్పాటుతోందని ప్రజలు తిరగబడి పరిస్థితులు ఉన్నాయని ఆయన అధికారులపై మండిపడ్డారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవడమే జాతీయ రహదారి విస్తరణ పనులు నత్త నడకన సాగుతున్నాయి అని అన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు చేపట్టిన విస్తరణ పనులపై వివిధ శాఖల అధికారుల తీరుపై ఆయన తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుండి కావలసిన నిధులు ఇచ్చి పనులు చేయమంటే అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన అధికారులను నిలదీశారు. నిత్యం ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్లపై ట్రాఫిక్ సిబ్బందితో నరకయాతన పడుతున్న గ్రామాల ప్రజలు, తక్షణమే జాతీయ రహదారి పనులు అతి త్వరలోనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆయన హెచ్చరించారు. తప్పనిసరి నాణ్యత ప్రమాణాలు పాటించాలని అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేయిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల వ్యాప్తంగా సోమవారం మండలంలోని 16 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నిక అయినటువంటి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గ్రామాల స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన అభ్యర్థులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపిస్తానని ప్రమాణం చేసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు కూడా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు గా ఉండాలని గ్రామాల అభివృద్ధికి



గ్రామస్తులు కూడా తమవంతు పూర్తి సలహా సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారులు శ్రీనివాస్, రాజిరెడ్డి,బిక్షపతి, రమ్యశ్రీ, సోమలింగారెడ్డి, శ్రీనిధి, యాదగిరి,శ్రీనివాస్, సర్పంచులు అందే కొండల్ రెడ్డి, చల్ మేటి నరేందర్, బొమ్మన మల్లేశం, రామచంద్రనాయక్,భాను ప్రసాద్, ముత్యాల సరిత, వివిధ గ్రామాల కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొల్చారం మండల వ్యాప్తంగా సర్పంచుల ప్రమాణ స్వీకారం:



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్**

మెదక్ జిల్లా కొల్చారంమండల వ్యాప్తంగా సోమవారం మండలంలోని 21 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నిక అయినటువంటి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గ్రామాల అధికారుల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన అభ్యర్థులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపిస్తానని ప్రమాణం చేసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ అంజయ్య నూతన సర్పంచ్ దేవ నగర్ శేఖర్ కారోబార్ వడ్ల ప్రభాకర్ ఉపసర్పంచ్ కోరంపల్లి రాణి గోపి వార్డు మెంబర్ల వనమాల రాణి శ్రీధర్ కృష్ణ అంజనీపుత్ర షేకులు చింతల లక్ష్మి కృష్ణ ఎర్రోళ్ల సంపూర్ణ శీను గడ్డం హేమలత యాదగిరి. భాగేష్. నేరెళ్ల సత్యనారాయణ. చింతల బాలమణి. ప్రవీణ్. యాదాద్రి ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంలో ముత్యం అనిల్ .వనమాల అనిల్ .డాక్టర్ బాలరాజు. మహేశ్వర్ రెడ్డి. చౌరి గారి నర్సింహులు సంతోష్. దేవన్నగారి ప్రశాంత్. ఆంజనేయులు. ఆశన్న గారి శ్రీశైలం. కమ్మరి దుర్గపతి. స్వామి. తదితరులు పాల్గొన్నారు.



## నూతన విద్యాధికారిగా ఉమారాణి:



**కొల్చారం సూర్య మేజర్ న్యూస్....**

మెదక్ జిల్లా కొల్చారం మండల కేంద్రంలో నూతన విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఉమారాణి కొల్చారం మండలం నూతన మండల విద్యాధికారి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఉమా రాణి ని సన్మానించిన కొల్చారం పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు పట్లూరి సత్యనారాయణ జనరల్ సెక్రెటరీ కరుణాకర్ మాచి జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి సీనియర్ నాయకులు దుర్గయ్య. శంకర్. ప్రతాప్ సింగ్.గణేష్ .ఏ గౌండ. శ్రీరామ్.గణేష్.మహేష్ సందీప్ .వెంకటేశం. రాజశేఖర్ వెంకట్ నర్సింలు సాయి. సంపత్ .మధుకర్ .సంగయ్య. నారాయణ. రాజశేఖర్. నూతన విద్యాధికారి ఉమారానికి శాలువా కప్పి సత్కరించారు.

## పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**రేగోడు.మేజర్ న్యూస్:**

అకస్మికంగా రేగోడు పోలీస్ స్టేషన్ ను సోమవారం తనిఖీ చేసి పలు రికార్డులు మరియు పరిసరాలను జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సిఐ రేణుకారెడ్డి, స్థానిక ఎస్సై పోచయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మామిడి పల్లి గ్రామ నూతన సర్పంచిగా షబానా నాజ్ మహబూబ్ పటేల్ ప్రమాణ స్వీకారం



**రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస**

మండలంలోని మామిడి పల్లి గ్రామ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా షబానా నాజ్ మహబూబ్ పటేల్ ఉప సర్పంచ్ మహబూబ్ పటేల్ మరియు గ్రామ వార్డు సభ్యులు సోమవారం నాడు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాట్లాడుతూ, మామిడి పల్లి గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలోని మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు సర్పంచ్ గారికి మరియు ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు పలువురు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈయొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బస్వరాజ్,ఉప సర్పంచ్ మహబూబ్ పటేల్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు మేజర్ న్యూస్.....**

పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ విక్రమ్ గౌడ్ తో పాటు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాట సుధాశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని బాధ్యతాయుత పాలన అందించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఘనంగా నేషనల్ గణిత దినోత్సవం



**పటాన్ చెరు మేజర్ న్యూస్**

.కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఇస్నాపూర్ మున్సిపాలిటీ ముత్తంగి ఆధ్వర్యంలో డిసెంబర్ 22న నేషనల్ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. భారత గణిత శాస్త్ర మహానుభావుడు శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని విద్యార్థుల్లో గణితంపై ఆసక్తి, అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణిత క్విజ్‌లు, సమస్యల పరిష్కార పోటీలు, గణిత సూత్రాల ప్రదర్శనలు, విద్యార్థుల ప్రసంగాలు నిర్వహించగా, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గణితానికి సంబంధించిన వినూత్న నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్ మాట్లాడుతూ,"గణితం కేవలం పాఠ్యాంశం మాత్రమే కాదు. ఇది విద్యార్థుల్లో తర్కశక్తి, విశ్లేషణాత్మక ఆలోచనను పెంపొందిస్తుంది. శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుంది. గణితాన్ని భయపడకుండా ఆసక్తితో నేర్చుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు" అని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులు మాట్లాడుతూ, గణితం దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమో వివరించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చివరగా జాతీయ గణిత దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. తధానంతరం విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు.

# సర్పంచ్ కృష్ణగౌడ్ సంచలన నిర్ణయం

## గ్రామ అభివృద్ధికి ఐదేళ్ల గౌరవ వేతనం విరాళం



**కంది మేజర్ న్యూస్.**

సంగారెడ్డి జిల్లా, కంది మండలం కాశీపూర్ గ్రామ నూతన సర్పంచ్ షాపురం కృష్ణగౌడ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తన పదవీకాలంలో వచ్చే ఐదేళ్ల గౌరవ వేతనాన్ని పూర్తిగా గ్రామ అభివృద్ధి పనులకే విరాళంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఈ నిధులను గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ, నూతన రోడ్ల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి కేటాయించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా ప్రజల కోసం పని చేస్తానని ఆయన స్పష్టం చేశారు. సర్పంచ్ కృష్ణగౌడ్ తీసుకున్న ఈ నిర్ణయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ప్రజాప్రతినిధులు ఇలాంటి నిర్ణయాలతో ముందుకు రావాలని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# కొలువు దీరిన నూతన పాలక వర్గం సభ్యులు

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

కొత్తూర్ (డి) గ్రామ పంచాయతీ నూతన పాలక వర్గం సభ్యులు వార్డు సభ్యులు, గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ మాణిక్ ప్రభు పాటిల్ లను గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలు తమకు 5సంవత్సరాలు ప్రజా సేవ చేసేందుకు అవకాశం కల్పించారని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ మాణిక్ ప్రభు పాటిల్, ఉప సర్పంచ్ ఆనంద్, వార్డు మెంబర్ లు మేగమాల, మీనాక్షీ, ప్రవీణ్ కుమార్, సర్దార్ అలీ, అంజమ్మ, కమలమ్మ, నర్సమ్మ లు అన్నారు.

# కంది నూతన సర్పంచిగా చిన్న సాయి శ్రీరామ్ ప్రమాణ స్వీకారం



**కంది మేజర్ న్యూస్.**

కంది మండలంలోని కంది మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా చిన్న సాయి శ్రీరామ్ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కంది గ్రామ ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామంలోని మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారంలో గందరగోళం





**కొండాపూర్ మేజర్ న్యూస్**

మండలంలోని అనంతసాగర్, గిర్మాపూర్ గ్రామాల్లో వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాలు గందరగోళంగా జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అనంతసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొంతమంది వార్డు సభ్యులకు పంచాయతీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించగా, సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు మిగతా ఆరుగురు వార్డు సభ్యులకు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రమాణ స్వీకారం చేయించారని వార్డు సభ్యుడు కిరణ్ తెలిపారు. ఈ విధంగా తమను అవమానించే రీతిలో వ్యవహరించారని పేర్కొంటూ, బాధ్యులైన పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సౌమ్యశ్రీని కోరినట్లు చెప్పారు. గిర్మాపూర్ గ్రామంలో ఇలాంటి పరిస్థితి నెలకొందని ఆరుగురు వార్డు సభ్యులు ఆరోపించారు. తమకు ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా సర్పంచ్ ప్రమాణ స్వీకార ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లిన సమయంలో సర్పంచ్‌తో పాటు మరో ముగ్గురు వార్డు సభ్యులకు మాత్రమే షామియానా కింద పంచాయతీ కార్యదర్శి ప్రమాణ స్వీకారం చేయించారని, మిగిలిన వారిని పక్కన పెట్టినట్లు వారు ఆరోపించారు. ఈ ఘటనలపై అధికారుల స్పందన కోసం గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు ఎదురుచూస్తుండగా, న్యాయం చేయాలని బాధిత వార్డు సభ్యులు కోరుతున్నారు.

# గ్రామ సర్పంచ్ విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకారం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కాట సుధాశ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు మేజర్ న్యూస్....**

పటాన్‌చెరు మండలం నందిగామ గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన విక్రమ్ గౌడ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ విక్రమ్ గౌడ్ తో పాటు నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కాట సుధాశ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని బాధ్యతాయుత పాలన అందించాలని కోరారు. గ్రామాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# బసవ భవన్ నిర్మాణానికి ఉదార విరాళం

**సంగారెడ్డి మేజర్ న్యూస్.**

కొకాపేటలో నిర్మాణంలో ఉన్న వీరశైవ లింగాయత్ బసవ భవన్ నిర్మాణానికి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సిములు ఉదారంగా రూ. 51,000/- విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీ, బంజారాహిల్స్‌లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని బసవ భవన్ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించారు. సమాజ అభివృద్ధి, సాంస్కృతిక పరిరక్షణలో బసవ భవన్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సంఘం నాయకులు, సభ్యులు, ప్రముఖులు పాల్గొని నర్సిములు కు కృతజ్ఞతలు తెలిపారు.

# సంగారెడ్డి సదాశివపేట మండలాల్లో జోరుగా సర్పంచ్ ల ప్రమాణ స్వీకారోత్సవం

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



సంగారెడ్డి సదాశివపేట మండలాల్లో నూతన సర్పంచులు తమ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయాల్లో పండగ వాతావరణం లో గ్రామంలోని ప్రజల సమక్షంలో అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ ఉపసర్పంచులు వార్డు మెంబర్లు, తమ పదవి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచులు తమ గ్రామ అభివృద్ధికై కట్టుబడి ఉన్నామని వచ్చే ఐదేళ్లలో తమ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావడంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా గ్రామ సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతామని ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని తీర్చేందుకు శాయశక్తుల కృషి చేస్తామని వారు అన్నారు.

# రాయిపల్లి సర్పంచ్ కాశీ బస్వరాజ్ పటేల్ గారికి సన్మానించిన సాధక్ పటేల్

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



మండలంలోని చేర్ల రాయిపల్లి గ్రామ సర్పంచుగా ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది అనంతరం మండలంలోని మామిడిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మరియు మాజీ ఎంపీపీ కో ఆప్షన్ సభ్యులు సధాక్ పటేల్ అభినందించి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు

# నందికంది గ్రామ సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం చేసిన స్రవంతి విజయభాస్కర్ రెడ్డి

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



సదాశివపేట మండలం నందికంది గ్రామసర్పంచ్‌గా స్రవంతి విజయ్ భాస్కర్ రెడ్డి ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం అనంతరం సర్పంచ్ స్రవంతి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నందికంది గ్రామ సర్వతోముఖాభివృద్ధికై కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నాపూర్ సర్పంచిగా వడ్డేపల్లి కృష్ణ గౌడ్ ప్రమాణ స్వీకారం

**కంది మేజర్ న్యూస్.**



కంది మండలంలోని చిన్నాపూర్ గ్రామ సర్పంచిగా వడ్డేపల్లి కృష్ణ గౌడ్ సోమవారం నాడు అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామస్తులందరికీ అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారానికి సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ సంక్షేమం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రమాణ స్వీకారం చేసిన నూతన పాలక వర్గ సభ్యులు





**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన గంగారం గోవర్ధన్ రెడ్డిని సర్పంచ్ గా పంచాయతీ కార్యదర్శి వనితా ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పదవీ బాధ్యతలు చేపట్టారు. గ్రామ ఉప సర్పంచ్ స్వామిదాస్, వార్డు మెంబర్ లు మోహన్, నిరంజన్, శ్రీశైలం పాటిల్, మాణెమ్మ, నిర్మలమ్మ, సంజీవరావు, పూలమ్మ, గీతా, శేఖర్ లను గ్రామ పంచాయతీ కార్యదర్శి వనితా ప్రమాణ స్వీకారం చేయించారు. ఇదిలా ఉంటే నూతన పాలక వర్గ సభ్యులను గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి గ్రామస్థులందరు కలిసి కట్టుగ పని చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ఏసురత్నం, నాయకులు పెంటారెడ్డి, చిరంజీవి రెడ్డి, ఎం. విజయకుమార్, విఠల్ రెడ్డి, బలవంత్, చాకలి రవికుమార్, గొల్ల రాజు, కెంపుల బక్కన్న, బిడెకన్నె సంజీవరెడ్డి, గోపాల్ రెడ్డి, బండారి నర్సింలు, బొయిని రాచన్న, కొనాపురం శ్రీనివాస్ పాటిల్, అమర్నాథ్ రెడ్డి, వేణు గోపాల్ రెడ్డి, వేణుగోపాల్, బి.నాగేష్, సామెల్, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, పెద్దలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రహరీ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని తాసిల్దార్ కు గ్రామస్తుల వినతి....

**అమీన్ మేజర్ న్యూస్**



బీరంగూడ పట్టణ పరిధిలోని కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సోమవారం బీరంగూడ గ్రామ ప్రజలు తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు.సందర్భంగా అదెల్లి రవీందర్ మాట్లాడుతూ... గుట్ట కమాన్ ప్రాంతంలో ఉన్న కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు అనుమతి ఇవ్వాలని తాసిల్దార్ కు గ్రామ ప్రజలంతా కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. కమ్యూనిటీ హాల్ చుట్టూ ప్రహరీ నిర్మించడం వల్ల పరిశుభ్రత మరియు బీరంగూడ ప్రజలకు అనేక రకాలుగా ఉపయోగించుకునేందుకు అవకాశం ఉంటుందని తాసిల్దార్ని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ గ్రామస్తులు పాల్గొన్నారు.



# మత్స్యకారల అభివృద్ధి లక్ష్యం... ఎమ్మెల్యే



## సాకి చెరువు, తిమ్మక్క చెరువులలో 3 లక్షల 50 వేల చేప పిల్లల విడుదల

**పటాన్ చేరు మేజర్ న్యూస్**

నియోజకవర్గంలో మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతి కోసం సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సోమవారం పటాన్చెరు పట్టణంలోని సాకి చెరువు, తిమ్మక్క చెరువులలో మూడు లక్షల 50 వేల చేపపిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గున్నాల నరసింహులు, జిల్లా మత్స్యశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పృథ్వీరాజ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎట్టయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా ప్రమాణ స్వీకారం

**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్రంలో జరిగిన గ్రామపంచాయతి ఎన్నికలలో ఘన విజయం సాధించిన గ్రామ సర్పంచ్ లు సోమవారం తమ పదవీ ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలో రిజిస్టర్ పై సంతకం చేశారు. కోహిర్ మండల పరిధిలోని చింతల్ గట్టు గ్రామ సర్పంచ్ బంటు విద్యా సాగర్, ఉప సర్పంచ్ ఖలీల్, వార్డు మెంబర్ లు మాణయ్య, పుష్పమ్మ, మాణిక్ రెడ్డి, బిచ్చయ్య, రత్నయ్య, ప్రమీలమ్మ, విజయలక్ష్మి, శివలీల, సునీల్ కుమార్ లను పంచాయతీ కార్యదర్శి నాగరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో మల్లన్న పాటిల్, సుధీర్ కుమార్, ఎక్బాల్, మామిడ్గి నర్సింలు, సంగన్న పాటిల్, ఎం. విజయకుమార్, చాంద్ పాషా, గ్రామ పెద్దలు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ నేతల నిరంతర పోరాటంతో బస్సు సౌకర్యం

## డబుల్ బెడ్ రూమ్ వాసులకు బస్సు సౌకర్యం ఏర్పాటు...

**అమీన్ పూర్ మేజర్ న్యూస్**




అమీన్ పూర్ పట్టణ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ వాసులకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మియాపూర్ డిపో మేనేజర్ కు వినతిపత్రం ఇవ్వడంతో ఆయన స్పందించి బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని అన్నారు.సిపిఎం పార్టీ నరసింహారెడ్డి మాట్లాడుతూ... డబుల్ బెడ్ రూమ్ వాసులకు మియాపూర్ బస్ డిపో కు చెందిన బస్సు కాలనీకి రావడంతో కాలనీలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిత్యం నడుచుకుంటూ వీధిలోకి వెళ్లాలంటే నరక యాతన పడ్డాం అని అన్నారు. వికలాంగులు వృద్ధులు స్కూల్ కి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని ఆయన తెలిపారు. తక్షణమే సిపిఎం పార్టీ పోరాటంతో డబుల్ బెడ్ రూమ్ వాసులకు బస్సు సౌకర్యం కల్పించమని తెలిపారు.కాలనీవాసులందరూ సిపిఎం పార్టీ నాయకులకు మియాపూర్ డిపో మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రమాణ స్వీకారం చేసిన సర్పంచులు, ,వార్డు మెంబర్లు.

**వట్టిపల్లి, సూర్య మేజర్ న్యూస్.**

వట్టిపల్లి మండలంలోని 22 గ్రామపంచాయతీలలో సోమవారం నాడు ప్రమాణ స్వీకారోత్సవం జరుపుకున్నారు .ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం కనిపించింది. ప్రభుత్వం తరఫున పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్, వార్డు మెంబరులచేత ప్రమాణస్వీకారం చేయించినారు. సర్పంచులు మాట్లాడుతూ! గ్రామ అభివృద్ధి మా ధ్యేయం అన్నారు. గ్రామంలో పరిశుభ్రత ,నీటి సరఫరా మొదలగు కార్యక్రమాలు సక్రమంగా నిర్వహిస్తామన్నారు. పార్టీ భేదం లేకుండా గ్రామాని కీసేవచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, సర్పంచులు, వార్డు మెంబర్లు, ప్రజలు ,పాల్గొన్నారు.

# నూతన డి.ఎస్.పి కార్యాలయ భవనానికి శంకుస్థాపన...

## 12 కోట్ల రూపాయలతో కార్యాలయం నిర్మాణం... ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి...



**పటాన్ చేరు మేజర్ న్యూస్**

పటాన్ చేరు డివిజన్ పరిధిలోని ఎక్సైజ్ ఆఫీస్ సమీపంలో 12 కోట్ల రూపాయల సి ఎస్ ఆర్ నిధులతో 44010 చదరపు అడుగుల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించ తలపెట్టిన డిప్యూటీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం భవన నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజల భద్రత మరింత బలోపేతం కావాలనే ఉద్దేశంతో నూతన డి.ఎస్.పి కార్యాలయానికి శంకుస్థాపన చేసినట్లు ఆయన తెలిపారు. ఆధునిక వసతులతో కార్యాలయాన్ని నిర్మించి పోలీసు వ్యవస్థను మరింత సమర్థవంతం చేస్తామని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ కీలక పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు.అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. 44 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో సెల్లార్ జి ప్లస్ టు అంతస్తులతో కార్యాలయాన్ని నిర్మించబోతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ప్రభాకర్, శ్రీశైలం యాదవ్ యాదగిరి యాదవ్ దేవానంద్ ముదిరాజ్ సుధాకర్ రెడ్డి శంకర్ యాదవ్ సప్పనదేవ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చేర్ల గోపులారంలో నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

**కొండాపూర్ మెజర్ న్యూస్**



చేర్ల గోపులారం గ్రామపంచాయతీ నూతన పాలకవర్గం సోమవారం గ్రామపంచాయతీ ఆవరణలో ఘనంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు బాధ్యతలు స్వీకరించగా, గ్రామ పెద్దలు, యువత వారిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నూతన సర్పంచ్ మహేశ్వరి సతీష్, ఉపసర్పంచ్ పుణ్యమ్మ రాములు, వార్డు సభ్యులు మాట్లాడుతూ తమకు అపూర్వ విజయాన్ని అందించిన గ్రామ పెద్దలు, యువత, మహిళలకు రుణపడి ఉంటామని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, అందరి సలహాలు సూచనలతో గ్రామాభివృద్ధిని చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రమీల, అంగన్వాడి టీచర్ అనసూయ, వార్డు మెంబర్లు పట్నం సురేష్, రవి, నవీన్, సుజాత, చంద్రశేఖర్, వీరమణి హేమలత మాజీ సర్పంచ్ రత్నయ్య, బి ఆర్ ఎస్ నాయకులు ప్రేమానందం, జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు పట్నం రాజు, కాంగ్రెస్ నాయకులు జానయ్య మాజీ వార్డు మెంబర్ గొల్ల శ్రీనివాస్‌తో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# గుంతపల్లి అంటే అనంత్ రెడ్డి అనంత్ రెడ్డి అంటే సేవే గుర్తింపు

**కొండాపూర్ మేజర్ న్యూస్**



రెండవసారి వరుసగా గుంతపల్లి గ్రామ సర్పంచిగా ఘనవిజయం సాధించిన బి ఆర్ఎస్ యువనేత, సామాజిక-ప్రజాసేవకుడు అనంత్ రెడ్డి సోమవారం గ్రామపంచాయతీ సర్పంచిగా బాధ్యతలు స్వీకరించారు. నిత్యం గ్రామస్తులకు ఏదో ఒక సహాయం చేస్తూ, గుంతపల్లి అభివృద్ధికి అంకితమై పనిచేస్తున్న నాయకుడిగా ఆయన సేవలు ప్రజల్లో విశేష గుర్తింపు పొందాయి.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కొండాపూర్ మీడియా బృందం అనంత్ రెడ్డిని ఘనంగా సత్కరించింది. ఇలాంటి సేవలు మరెన్నో చేసి గ్రామాభివృద్ధిలో ముందుండాలని ఆకాంక్షించింది. ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకులకు తమ మద్దతు ఎప్పుడూ ఉంటుందని మీడియా బృందం స్పష్టం చేసింది.

# చేవెళ్ల రేఖ వెంకట్ రెడ్డి చేర్యాల గ్రామ సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం

**కంది మేజర్ న్యూస్.**



కంది మండలం చేర్యాల గ్రామంలో నూతన సర్పంచ్‌గా చేవెళ్ల రేఖ వెంకట్ రెడ్డి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు కూడా తమ బాధ్యతలను అధికారికంగా స్వీకరించారు.ప్రమాణ స్వీకారం అనంతరం నూతన సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# సీసీ రోడ్డు పల్లెకు శంకుస్థాప చేసిన కార్పొరేటర్ పుష్ప నగేష్



**రామచంద్రపురం మేజర్ న్యూస్**

రామచంద్రపురం డివిజన్ కాకతీయ నగర్ కాలనీ లో స్థానిక కాలనీ వాసులు,మహిళలు పెద్ద ఎత్తున మంగళహారతులు,పూల వర్షం కురిపిస్తూ తమ ఆనందాన్ని స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ డివిజన్ లో చేస్తున్న అభివృద్ధి గురించి మీకు ప్రత్యేక ధన్యవాదాలు అని కాలనీ వాసులు వాపోయారు.అలాగే సుమారు 15.00 లక్షల రూపాయిలతో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన చెయ్యడం జరిగింది.వారితో కాలనీ అధ్యక్షులు అమృత్ సాగర్,నరేంద్ర బాబు,సంజీవ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,రాములు,మునీందర్,ఉమాశంకర్ రెడ్డి,రమేష్,అంజద్ ఖాన్, పాండురంగం, అమరేశ్వర రావు,సత్యం,దశరథ్రామయ్య,సత్యనారాయణ రాజు,శ్రీధర్,శ్రీను,అనంతయ్య,నారాయణ,శేఖర్ రెడ్డి,కృష్ణ రెడ్డి తదితరులు.

# గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

**మునిపల్లి మేజర్ న్యూస్:**



మండలంలోని చిన్నచెల్మెడ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ రుద్ర గాయత్రి కృష్ణ అన్నారు. నూతన సర్పంచుల ప్రమాణ స్వీకారం లో భాగంగా సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ నూతన పాలకవర్గంతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని గ్రామస్తులకు సూచించారు. అలాగే పార్టీల అతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందామని, ఇందుకు గ్రామస్తులు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాములు, గ్రామ మాజీ సర్పంచ్ లు బాలకృష్ణయ్య పరమేశ్వర్ వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన పంచాయతీ నుతన పాలకవర్గం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

ఈనెల14వ తేదీన రెండో విడత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యుల ప్రమాణస్వీకార మహోత్సవం రాయికోడ్ మండలంలోని 32 డు పంచాయతీ కార్యాలయలలో ప్రమాణ స్వీకారం సోమవారం నాడు ఘనంగా జరిగింది,విరిచేత అధికారులు,పంచాయతీ కార్యదర్శులు ప్రమాణస్వీకారం చేయించారు, మండలంలోని మామిడిపల్లి గ్రామ సర్పంచ్ గా షబానా నాజ్ మహబూబ్ పటేల్ ఉప సర్పంచ్ గా మహబూబ్ పటేల్ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సర్పంచ్ లు మాట్లాడుతూ వార్డ్ సభ్యులు,గ్రామస్థుల సహకారం,పెద్దల సలహాలు సూచనలు,పంచాయతీ సిబ్బంది సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటుపడతామని,అలాగే గ్రామంలోని సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.



# చంద్రబాబును విమర్శించడం తగదు..!

## టిడిపి మెదక్ పార్లమెంట్ కన్వీనర్ ఇళ్లేందుల రమేష్



**సంగారెడ్డి, మేజర్ న్యూస్ ప్రతినిధి :**
తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ విమర్శించడం తన దిగచారుడు తనానికి నిదర్శనమని టిడిపి మెదక్ పార్లమెంటు కన్వీనర్ ఇళ్లేందుల రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి 13 సంవత్సరాలు గడుస్తున్న రాష్ట్రాల మధ్య, ప్రాంతాల మధ్య రాజకీయం చేస్తున్న కెసిఆర్ కి పంచాయితీ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారన్నారు. ఎంపీటీసీ, జడ్పీ టీసీ, మున్సిపాలిటీ ఎన్నికల కోసం చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, బిఆర్ఎస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ దందాలు తెరలేరని ఎద్దేవా చేశారు. కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల నుండి ఇటీవల జరిగిన సర్పంచ్ ఎలక్షన్ ల వరకు ఘోర పరాజయం పాలైందన్నారు. రెండు సంవత్సరాల పాటు ఫాం హౌస్ కె పరిమితమై మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను సెంటిమెంట్ తో రెచ్చగొట్టేందుకు మాటలు మాట్లాడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి ఉంచారని గుర్తు చేశారు. హైటెక్ సిటీ, మైక్రోసాఫ్ విప్రో, అటువంటి ప్రతిష్ఠాత్మకమైన ఐటి దిగ్గజ కంపెనీలను తీసుకొచ్చి లక్షల మందికి ఉపాధి కల్పించిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని గుర్తు చేశారు. హైదరాబాద్ లో రింగ్ రోడ్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చంద్రబాబు నాయుడు పునాదులు వేశారన్నారు. తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి పథంలో తీసుకొచ్చిన ఘనత చంద్రబాబు నాయుడని తెలిపారు. తెలంగాణను పది సంవత్సరాలు అధికారంలో ఉండి దోచుకొన్న ఆస్తుల తగదాలతో మీ కుటుంబ సభ్యులు రోడ్డుమీదకు వచ్చి కూతురు, కొడుకు, ,అల్లుడు బహిరంగంగా విమర్శించుకుంటున్నారని ఎద్దేవ చేశారు. చంద్రబాను విమర్శిస్తే ప్రతి విమర్శలు ఉంటాయని తెలిపారు.

# కొలువు దీరిన నూతన పాలకవర్గం

## సమస్యలతో స్వాగతం పలుకుతున్న గ్రామాలు
## అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామన్న నూతన సర్పంచులు

**కొండపాక మేజర్ న్యూస్.....**



మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన ఆయా గ్రామాల సర్పంచులు వార్డు సభ్యులు గ్రామాల ప్రత్యేక అధికారుల చేతుల మీదుగా సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు మండలంలోని బంగారం ప్రత్యేక అధికారి తిరుపతిరెడ్డి చేతుల మీదుగా నూతనంగా ఎన్నికైన కొలుపుల గంగాధర్ పాలకవర్గం ద్వారా ప్రమాణ స్వీకారం చేయించారు గ్రామంలో ఎంపీడీవో గ్రామ ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు మర్పడగా ప్రత్యేక అధికారి మండల తహసిల్దార్ మల్లికార్జునెడ్డి సిరిసినగండ్ల ప్రత్యేక అధికారి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రమాణస్వీకారం నిర్వహించారు అనంతరం వారిని శాలువాతో సన్మానించారు ప్రమాణ స్వీకారం తర్వాత నూతనంగా ఎన్నికైన సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న సమస్యలను గ్రామస్తుల సహకారంతో పాలకవర్గం ముందుండే పరిష్కరిస్తామని వారుతెలిపారు గతరెండు సంవత్సరాల నుండి గ్రామాలలో అభివృద్ధి లేక అనేక సమస్యల వెనకబడిపోయాయని వారన్నారు గ్రామ పెద్దల సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేసి గ్రామాన్ని ముందించుతామని వారు పేర్కొన్నారు ప్రమాణ స్వీకారం గ్రామస్తులు యువకులు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రమాణ స్వీకారం చేపట్టిన నూతన పాలకవర్గం.

**చేర్యాల /మేజర్ న్యూస్....**




చేర్యాల మండలంలోని నాగపురి గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బండమీది సంతోషి గెలుపొందారు. సోమవారం గ్రామ ప్రత్యేక అధికారుల చే గ్రామ సర్పంచ్ గా బండమీది సంతోషి, ఉపసర్పంచ్ గా ఆవుల సందీప్ , వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ సర్పంచ్ బండమీది సంతోషి మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. దీనికి గ్రామస్తులు అధికారులు ప్రతి ఒక్కరు సహకరించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి రాజు ,పంచాయతి సిబ్బంది , బి.ఆర్.ఎస్ నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కొలువుదీరిన పంచాయతీ నూతన పాలకవర్గం

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**



ఈనెల14వ తేదీన రెండో విడత జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ లు,ఉప సర్పంచ్ లు,వార్డ్ సభ్యుల ప్రమాణస్వీకారం మహోత్సవం రాయికోడ్ మండలంలోని 32 డు పంచాయతీ కార్యాలయలలో ప్రమాణ స్వీకారం సోమవారం నాడు ఘనంగా జరిగింది,విరిచేత అధికారులు,పంచాయతీ కార్యదర్శులు ప్రమాణస్వీకారం చేయించారు, మండలంలోని హూల్గేరా గ్రామ సర్పంచ్ గా గోల్ల నర్సింలు ఉప సర్పంచ్ గా మ్యాతరి శోభమ్మ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం సర్పంచ్ లు మాట్లాడుతూ వార్డ్ సభ్యులు,గ్రామస్థుల సహకారం,పెద్దల సలహాలు సూచనలు,పంచాయతీ సిబ్బంది సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటుపడతామని,అలాగే గ్రామంలోని సమస్యలు తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.ఈయొక్క కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగేష్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మైనారిటీ సమస్యలపై వక్ఫ్ బోర్డ్ చైర్మన్ తో సమావేశమైన పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**
సోమవారం హైదరాబాద్ లో సంగారెడ్డి మైనారిటీ సమస్యల పై వక్ఫ్ బోర్డు చైర్మన్ అజమాతుల్లా హుస్సేని తో సమావేశమైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంగారెడ్డి లో ముస్లిం మైనారిటీ ఖబ్రస్తాన్ కు 4 ఎకరాల మంజూరు కొరకు సంగారెడ్డి నియోజకవర్గంలో తొందరగా దర్గా కమిటీలు వేయాలని కోరారు ఇట్టి సమావేశం లో హాఫీజ్ షఫీ, కూన సంతోష్ పాల్గొనడం జరిగింది.

# కొలువుదిరిన నూతన పాలకవర్గం....

**మద్దూర్/మేజర్ న్యూస్....**
మద్దూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని నర్సాయపల్లి, గాగిల్లాపూర్, వల్లంపట్ల, రేబర్తి, వంగపల్లి, లద్నూర్, ధర్మారం, మర్మాముల, సలాకాపూర్, గ్రామాలలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం కొలువుదిరాయి. ఈ సందర్భంగా నూతనంగా గెలుపొందిన సర్పంచ్ అభ్యర్థుల తోపాటు ఉప సర్పంచ్లు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో గ్రామాల్ని అభివృద్ధి చేసేందుకు పార్టీలకతీతంగా రాజకీయాలకతీతంగా గ్రామ అభివృద్ధిలో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు జన్మదిన వేడుకలు.





**సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తల సమక్షంలో అత్యంత ఘనంగా సోమవారం నాడు నిర్వహించారు. గాలి అనిల్ కుమార్ తన జన్మదిన వేడుకలు అమీన్ పూర్ లోని మహిమ మినిస్ట్రీ లోని చిన్నారుల మధ్య తన జన్మదిన వేడుకలు ఘనంగా (జిఏకే) యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, శాలువాలతో ఘన సత్కారం నిర్వహించి, పుష్పగుచ్ఛాలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, యువజన విభాగం నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి గాలి అనిల్ కుమార్ చేస్తున్న సేవలు ఎనలేనివని నేతలు కొనియాడారు. ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, పేదల పక్షాన నిలబడే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని ప్రశంసించారు. జన్మదిన వేడుకల సందర్భంగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహించి సామాజిక సేవలోనూ ముందుండి నడిచారు. ఈ సందర్భంగా మాట్లాడిన గాలి అనిల్ కుమార్%ౌ%“కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే నా లక్ష్యం. పేదలు, రైతులు, యువత, మహిళల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తాను”అని స్పష్టం చేశారు. వేడుకల సమయంలో ‘జై కాంగ్రెస్’, ‘రాహుల్ గాంధీ జిందాబాద్’ నినాదాలతో పరిసరాలు మార్మోగాయి. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ, రానున్న రోజుల్లో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు.



# సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవంలో బిఆర్ఎస్ నాయకులు



**జహీరాబాద్ మేజర్ న్యూస్ :**

మండలంలోని హౌతి (బి) గ్రామా పంచాయతీ సర్పంచ్ దాసరి మచ్చేందర్, శేఖపూర్ తాండా గ్రామా పంచాయితీ సర్పంచ్ మోహన్ రాథోడ్, అల్గోల్ గ్రామా పంచాయితీ సర్పంచ్ చల్లా శ్రీనివాస్ రెడ్డి మొగుడం పల్లి మండలం గుడుపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి ఆహ్వానం మేరకు సర్పంచ్ పదవి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొని సర్పంచ్ ఉప సర్పంచ్, వార్డు మెంబర్లకు శుభాకాంక్షలు తెలియజేసిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మాజీ మున్సిపల్ చైర్మన్ తంజీమ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకుబ్, జహీరాబాద్ నియోజకవర్గ రేషన్ డీలర్లు అసోసియేషన్ అధ్యక్షులు గడ్డమీది విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా, మాజీ సర్పంచులు చిన్న రెడ్డి, జగదీశ్, మాజీ ఎంపీటీసీ రాములు హుగ్గెల్లి గ్రామా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దత్తు రెడ్డి, తదితరులు కార్యక్రమంలో హౌతి బి గ్రామ పార్టీ అధ్యక్షులు పర్వేజ్, శేఖపూర్ మాజీ సర్పంచ్ శంకర్, అల్గోల్ గ్రామా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చంద్ర కాంత్ రెడ్డి ,ప్రభాకర్ ,అనిల్ ,శ్రీకాంత్ ,తాహెర్, ముబీన్ శేఖపూర్ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు గంటా శ్రీనివాస్,కలీమొద్దీన్, నర్సింహా రెడ్డి, రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## లారీలు డీ డ్రైవర్ కు గాయాలు

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

ఎదురెదురుగా వస్తున్న లారీలు ఢీకొని ఓ లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలైన సంఘటన అల్లాదుర్గం మెటల్ కుంట రోడ్డుపై ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు, డ్రైవర్లు మాట్లాడుతూ మండలంలోని మెటల్ కుంట అల్లాదుర్గం రోడ్డు గుంతల మాయంగా మారడంతోనే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ రోడ్డు ఎప్పుడు బాగు చేస్తారో మా బాధలు ఎప్పుడు తీరుతాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఈ రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలని పలువురు కోరుతున్నారు.

# ఎర్థనూర్ నూతన సర్పంచ్‌గా పంబల్ల జ్యోతి దుర్గా ప్రసాద్ ప్రమాణ స్వీకారం



**కంది మేజర్ న్యూస్.**

ఎర్థనూర్ గ్రామ నూతన సర్పంచ్‌గా పంబల్ల జ్యోతి దుర్గా ప్రసాద్ అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంది మండల పరిషత్ సూపరింటెండెంట్ రత్నమణి ప్రమాణ స్వీకారం చేయించి, నూతన సర్పంచ్‌ను శాలువాతో సన్మానించారు. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని పంబల్ల జ్యోతి దుర్గా ప్రసాద్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## కొలువు దీరిన కొత్త పాలక వర్గాలు

### సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసిన నూతన సర్పంచులు



**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**

న్యాల్కల్ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం కొత్త పంచాయతీ పాలకవర్గాలు కొలువుదీరాయి. ఆయా పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచులు సోమవారం నాడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండలంలో 38 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇందులో 38 గ్రామ పంచాయతీలకు నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రమాణం చేసి బాధ్యతలు స్వీకరించారు. పాలనలో ప్రత్యేకతను చాటేందుకు ఇరువురు సర్పంచులు ప్రమాణ స్వీకారం చేసిన రోజే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కి వచ్చే ఒక్కరూపాయి కూడా వృదా కాకుండా గ్రామాలాభివృద్ధికి ఖర్చు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రజలకు తాము నాయకులుగా కాకుండా సేవకులుగా పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కవలంపేట సర్పంచిగా స్వాతి శ్రీశైలం ప్రమాణ స్వీకారం

**కంది మేజర్ న్యూస్.**



సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని కవలంపేట గ్రామపంచాయతీ నూతన సర్పంచిగా స్వాతి శ్రీశైలం సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి టీజీఐసీ చైర్మన్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన సర్పంచ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# కొలువుదీరిన కొత్త పాలకవర్గం..

## -14గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు బాధ్యతలు స్వీకరణ....





**కుకునూరుపల్లి/మేజర్ న్యూస్..**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన కొత్త పాలకవర్గం సోమవారం కొలువుదీరింది. కుకునూరుపల్లి మండలంలోని 14 గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేసుకుని బాధ్యతలు స్వీకరించారు. కొత్త పాలకులు గ్రామీణ అభివృద్ధికి, పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో ఎమ్మెల్సీ వంటేర్ యాదవ్ రెడ్డి,పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ పాల్గొని సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య,ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య మరియు వార్డ్ మెంబర్లుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కసం నవీన్ ఆయలం శివ జయంతి నరేందర్ మాజీ ఎంపీటీసీలు భూములు గౌడ్ ఇండ్ల కనకయ్య ముదిరాజ్ గ్రామ పెద్దలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కడవేరుగు గ్రామపంచాయతి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం .

**చేర్యాల మేజర్ న్యూస్ .....**



చేర్యాల మండలం కడవేరుగు గ్రామంలో తెలంగాణ మూడవ విడత పంచాయతి ఎన్నికల్లో భాగంగా గెలుపొందిన అభ్యర్థులు సోమవారం వారం రోజు గ్రామపంచాయతి కార్యాలయంలో స్పెషల్ అఫిసర్ య%శీ%.పి.వో సుదీర్ కుమార్ ఆద్వర్యంలో ప్రమాణ స్వీకారం చేసారు. మొదటగా గ్రామసర్పంచ్ గా తాళ్ళపల్లి రమేష్ ,ఉప సర్పంచ్ గా జంగ సురేందర్ ,వార్డు సభ్యులు ,అందరు ప్రమాణ స్వీకారం చేసారు.నూతన పాలక వర్గం గ్రామానికి మరియు ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందిస్తామని తెలియజేసారు ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి వీరబాబు,గ్రామ నాయకులు ,గ్రామ ప్రజలు ,గ్రామపంచాయతి సిబ్బంది పాల్గొన్నారు .

# కొలువుదీరిన నూతన సర్పంచులు.....

**సిద్ధిపేట ప్రతినిధి,మేజర్ న్యూస్......**





జిల్లా వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన ఆయా గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేశారు .శాసనం ద్వారా ఏర్పాటు చేయబడిన భారత రాజ్యాంగం పట్ల నిజమైన నమ్మకం, విధేయత కలిగి ఉండి, నేను స్వీకరించబోతున్న విధిని నమ్మకంగా నిర్వహిస్తానని, భగవంతుని పేర సత్యనిష్ఠతో ప్రమాణం చేస్తున్నాము అంటూ ప్రమాణ స్వీకారం చేశారు.నేను భారత రాజ్యాంగాన్ని, చట్టాన్ని గౌరవిస్తానని,నా విధులను నిజాయితి, నిస్పక్షపాతంగా భక్తితో నిర్వహిస్తానని,గ్రామ ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తానని,గ్రామపంచాయతీ ఆస్తులు, నిధులను జాగ్రత్తగా వినియోగిస్తాను,గ్రామ ప్రజలకు సేవ చేయడానికి అంకితంగా ఉంటానని, దీనికి సాక్షిగా ఈ ప్రమాణపత్రంపై సంతకం చేస్తున్నాను అంటూ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పంచాయితీ ప్రథమ పౌరుడి పోరు ముగిసింది గెలిచినవారు అందరినీ కలుపుకొని ముందుకు నడవాలని సూచించారు. ఓడిన వారు ఓటమి మీద కోపం మానుకొని ప్రజా తీర్పును గౌరవించాలని అన్నారు. ఊరంతా ఒకే కుటుంబంగా మెలగాలని తెలిపారు. పల్లెల్లో ప్రశాంతతను పాటిస్తూ,విద్వేషాలకు కాదు,వికాసానికి చోటు ఉండాలని కోరారు. ఊరు అభివృద్ధి ,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సమిష్టిగా కదిలినప్పుడే పల్చటి పల్లెలకు నిజమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. మౌలిక సదుపాయాల కల్పనలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని చెప్పారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దాలనీ అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

# పోతిరెడ్డిపల్లిలో ప్రమాణ స్వీకారం చేపట్టిన పాలకవర్గం.



**చేర్యాల /మేజర్ న్యూస్....**

చేర్యాల మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మేడబోయిన కుమార్ యాదవ్ గెలుపొందారు. సోమవారం గ్రామ ప్రత్యేక అధికారుల చే గ్రామ సర్పంచ్ గా కుమార్ యాదవ్, ఉపసర్పంచ్ గా పోలోజు రాజబాబు , వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ సర్పంచ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. దీనికి గ్రామస్తులు అధికారులు ప్రతి ఒక్కరు సహకరించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి , బి.ఆర్.ఎస్ నాయకులు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాణ స్వీకారం చేపట్టిన పాలకవర్గం....

**మద్దూర్/మేజర్ న్యూస్....**

మండలంలోని జాలపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చెట్కూరి కమలాకర్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. సోమవారం గ్రామ ప్రత్యేక అధికారుల చే కమలాకర్ యాదవ్ తనతో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన గ్రామ సర్పంచ్ కమలాకర్ యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన గ్రామస్తులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. దీనికి గ్రామస్తులు అధికారులు ప్రతి ఒక్కరు సహకరించి గ్రామ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు......

**మిరుదొడ్డి, మేజర్ న్యూస్.....**

ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా నిర్వహించే జాతీయ గణిత దినోత్సవాన్ని సోమవారం రోజున మండల కేంద్రంలోని విజ్ఞాన భారతి ఇంగ్లీష్ మీడియ%శీ% పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ సత్తు సుజాత మాట్లాడుతూ 1887 డిసెంబర్ 22 న జన్మించిన శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని గుర్తిస్తూ జాతీయ గణిత దినోత్సవ%శీ%గా ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. విద్యార్థులు గణితం పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. నైపుణ్యాలను అభివృద్ధి చేసే ఒక సాధనంగా గణితంను పరిగణించాలని తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో ప్రతిభను కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ఆంజనేయులు, ఉపాధ్యాయులు సంపత్,తిరుమలా రాణి, మంగ, స్వప్న, జ్యోత్స్న, వాణి తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



# అట్టహాసంగా అయ్యప్ప బ్రహ్మోత్సవాలు

**హాజరైన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి.**

**చివరి రోజైన నేడు ‘ ఆరట్టు’ ఊరేగింపు.**

**తరలి రానున్న వేలాది భక్తులు.**

**,ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ను సన్మానిస్తున్న పల్లె జితేందర్ గౌడ్.**



**రామయంపేట, మేజర్ న్యూస్:**

పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో గత రెండు రోజులుగా బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగాయి.సోమవారం నాడు మృత్యుంజయ హెూమాలు,మహిళల కుంకుమార్చనలు, సింగారి మేళం తో ఊరేగింపు కార్యక్రమాలు ఆకర్షించాయి.అలాగే తరలివచ్చిన భక్తులకు అన్నప్రసాద ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, టి .పి సి. సి కార్యదర్శి సుప్రభాత్ రావు,బి .ఆర్. ఎస్ మెదక్ నియోజకవర్గ ఇన్చారి కాంటారెడ్డి తిరుపతిరెడ్డి లు ఉత్సవాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ పక్షాన మాజీ మున్సిపల్ చైర్మన్ గురు స్వామి పల్లె జితేందర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.

# నూతనంగా కొలుదీరిన సర్పంచ్ ల ప్రమాణ స్వీకారం

**రేగోడు మేజర్ న్యూస్:**





ఘనంగా నూతనంగా కొలువుదీరిన సర్పంచ్ లు మరియు కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం రేగోడు మండలంలో సోమవారం మండలంలోని 18 గ్రామపంచాయతీలల్లో నూతనంగా సర్పంచ్ లు మరియు కార్యవర్గానికి అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. చౌదర్పల్లి- సురేందర్, దోసపల్లీ- అమర్ సింహా రెడ్డి, గజ్వాడ మున్నూరుసరోజన కిషన్, జగిర్యాల- వీరమణి, కొండాపూర్- బేగరి పండరి, కొత్వాల్ పల్లి - సంగమ్మ, ఎం వెంకటాపూర్- సంగమేశ్వర్. మర్పల్లి - నాగలక్ష్మి, పెద్దతాండ- సంగ్యా నాయక్, పోచారం ఫణిత, ప్యారారం- నర్సమ్మ, ఆర్ ఇటిక్యాల - అపర్ణ, రేగోడ్- పర్వీన్ సుల్తానా చోటుమియా, సంగమేశ్వర్ తాండ- సక్కుబాయి పీర్యానాయక్, సిందోల్ - రవికుమార్, లింగంపల్లి- ఆనందం, తాటిపల్లి కవిత ప్రవీణ్ రావ్, తిమ్మాపూర్- నిర్మల దర్శన్ లు తమ వార్డు మెంబర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దత్తారెడ్డి, ఎంపిడీవో సీతారావమ్మ,ఆయా గ్రామ పంచాయతి సెక్రటరీలు, ప్రత్యేకాధికార్లు, నాయకులు పాల్గొన్నారుజి

# గ్రామ గ్రామాన కొత్త సర్పంచుల ప్రమాణస్వీకారం.

**రామాయంపేట, మేజర్ న్యూస్:**



రామాయంపేట మండలంలోని కోనాపూర్ వెంకట్ రెడ్డి తో పాటు అన్ని గ్రామాల్లోనూ సోమవారం కొత్త సర్పంచ్ లు బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఉదయం వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాలకు చేరుకొని ప్రమాణ శీకారోత్సవం చేయించారు. ఈ సందర్భంగా ఎన్నికైన సర్పంచ్ లు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం అహర్నిశలు శ్రమిస్తామని పేర్కొన్నారు. అంతేగాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని ప్రకటించారు. 16 గ్రామపంచాయతీల్లోనూ ఈ కార్యక్రమాలు అట్టహాసంగా సాగాయి. దీనిలో ఎంపీడీవో సహజరుద్దీన్ తహసిల్దార్ రజనీకుమారి ఇతర శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

# నేడే ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా........

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

జిల్లాలోని ఆహార వ్యాపార నిర్వాహకుల (ఫుడ్ బిజినెస్ ఆపరేటర్లు) కోసం ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ , రిజిస్ట్రేషన్ మేళా నేడే నిర్వహించనున్నట్లు జిల్లా ఆహార భద్రతా అధికారి జయరామ్ సోమవారం రోజున పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ మేళా సిద్దిపేట జిల్లా నందు ఇంటిగ్రేటెడ్ జిల్లా కార్యాలయ సముదాయం గది నెం. ఎఫ్-27 లో ఉదయం 11.00 గంటల నుంచి నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా కమిషనర్ ఆదేశాల మేరకు నిర్వహించబడుతోందనీ తెలిపారు.ఆహార వ్యాపార నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్సులు, రిజిస్ట్రేషన్లు పొందడం లేదా రెన్యువల్ చేసుకోవాలని వారు సూచించారు. ఆదార్ కార్డు,ఫోటో, పాన్ కార్డు,కరంటు బిల్లు, ట్రేడ్ లైసెన్స్ తో సహా హాజరు కావాలని తెలిపారు .పూర్తి వివరాల కొరకు 9599097265,9398615422 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

# నూతన సర్పంచ్ లకు ఘనంగా సన్మానం



**తొగుట..**

.మండలంలో నూతన సర్పంచ్లు ఎన్నికైన లింగాపూర్ సర్పంచ్ గాంధారి లత నరేందర్ రెడ్డి , రాంపూర్ లాచోళ్ళ రవీందర్,లింగంపేట గొడుగు విజయమ్మ నర్సింలు , కాన్గల్ పిట్ల సత్తయ్య, తుక్కపూర్ చిక్కుడు కళావతి స్వామి, ఎల్లారెడ్డిపేట రాంపూర్ రమేష్, తొగుట పాగల శోభా కొండల్ రెడ్డి,ఉపసర్పంచ్ లకు వార్డ్ సభ్యులకు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు దుబ్బాక ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్) మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పాలక వర్గాన్ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలుతెలిపార,ఈమాట్లాడుతూ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి లిదుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పూర్తి సాకారంఅందించి మండలన్ని నియోజకవర్గంలోనే అభివృద్ధిలో ముందంజలో నిలుపుతామన్నారు ,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయి,సీనియర్ నాయకులు యెన్నం భూపాల్ రెడ్డి,కృష్ణ, పబ్బతి మల్లారెడ్డి,భారత్ తేజ,ప్రవీణ్,నరేష్,తదితరులు పాల్గొన్నారు....

# తూప్రాన్ మండల వ్యాప్తంగా ఘనంగా సర్పంచుల ప్రమాణ స్వీకారోత్సవం

**తూప్రాన్ మేజర్ న్యూస్**

తూప్రాన్ మండల వ్యాప్తంగా సోమవారం మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నిక అయినటువంటి సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గ్రామాల స్పెషల్ అధికారుల ఆధ్వర్యంలో నూతన పాలకవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాధ్యతలు స్వీకరించిన అభ్యర్థులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం విధేయత చూపిస్తానని ప్రమాణం చేసి గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు కూడా గ్రామ అభివృద్ధికి తోడ్పాటు గా ఉండాలని గ్రామాల అభివృద్ధికి గ్రామస్తులు కూడా తమవంతు పూర్తి సలహా సూచనలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారులు డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ సెక్రెటరీ కల్పన , ఇస్లాంపూర్ సర్పంచ్ సంతోష్ రెడ్డి, దాతరపల్లి సర్పంచ్ జయ రాములు, వెంకటాయపల్లి హరీష్ గౌడ్, ఘనపూర్ సర్పంచ్ సబ్బాని వెంకటేష్, కార్యదర్శిలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

